
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 303 | హైదరాబాద్ | శుక్రవారం | 19 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-





# కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలా శాసనం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురువారం పంట రుణమాఫీ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో రూ. 2లక్షల రైతుల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ హామీలో భాగంగా తొలి విడతలో రూ.లక్ష రూపాయాల రుణమాఫీకి సంబంధించి 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.6,900 కోట్లను నిధులను జూలై 18న జమ చేశారు. జూలై నెలాఖరులోపుగా లక్షన్నర రుణం తీసుకున్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేస్తారు. ఆగస్టు మొదటి వారంలో రెండు లక్షలను మాఫీ చేయనున్నారు. మూడు విడతల్లో రూ. 31 వేల కోట్లను ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేయనుంది.



# అందుకు నిదర్శనమే రుణమాఫీ: రేవంత్ రెడ్డి




**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18**

కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనని మరోసారి రుజువైందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈరోజు రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తూ నిధులను విడుదల చేశారు.ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. రైతు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని సవాళ్లు ఎదురైనా రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. నాడు తెలంగాణ ఇచ్చి సోనియా గాంధీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం రుణమాఫీ అమలును నెరవేర్చిందన్నారు.**పాస్ బుక్ ఉంటే చాలు..** రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక అని అసత్యాలు, అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కానీ రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే కొలబద్ద అన్నారు. కొంతమంది దొంగమాటలు నమ్మవద్దన్నారు. రుణమాఫీ కావాలంటే భూమి ఉండాలి. పాస్ బుక్ ఉండాలి. రుణం తెచ్చుకొని ఉండాలని వ్యాఖ్యానించారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లాలని సూచించారు. వారు కూడా సహకరిస్తారన్నారు.బీఆర్ఎస్ 2014లో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, 2018లోనూ అదే హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ అమలు చేయలేదని విమర్శించారు. కానీ మనం ఎనిమిది నెలల్లో మాటను నిలబెట్టుకున్నామన్నారు. తద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. తన జీవితంలో ఇది మరుపురాని రోజు అన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతులు తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.వరంగల్ సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది తొలి విడత మాఫీ మాత్రమేనని, ఆగస్ట్‌లోగా రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న అన్నీ మాఫీ చేస్తామన్నారు. తాను ఢిల్లీకి వెళ్లి, ఈ నెలాఖరులో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఏ వరంగల్ గడ్డ మీద రుణమాఫీ మాట ఇచ్చామో ఆ మాట నిలబెట్టుకున్న సందర్భంగా రాహుల్ గాంధీని పిలిచి సభ ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుందామన్నారు.



## రైతుబంధుకి ఇవ్వాల్సిన నిధులలోంచే..రుణమాఫీ చేస్తున్నమని పోజులు కొడుతున్నారు : కేటీఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** రుణమాఫీ పేరిట మరోసారి రాష్ట్ర రైతులను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. గురువారం ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌పై మండిపడ్డారు.రైతుబంధు కింద జూన్‌లో ఇవ్వాల్సిన నిధులలోంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారిమళ్లించారని , హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బు నుండి కొంతమొత్తం విదిల్చి, రుణమాఫీ చేస్తున్నమని పోజులు కొడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.40 లక్షల కంటే ఎక్కువ రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎట్లా ఎంపిక చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హతనా అంటూ నిలదీశారు. 2014లోనే కేసీఆర్ ప్రభుత్వం లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ధి చేకూర్చిందని అన్నారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు అని తెలిపారు.కాంగ్రెస్ మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు అన్ని వెంటనే మాఫీ చేయాలని ,అర్హులందరి రైతులకూ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## 23 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** ఈ నెల 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు, సీఎస్, డీజీపీ, అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం రైతు భరోసా విధివిధానాల ఖరారు కోసం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం జిల్లాలో పర్యటిస్తోంది. ఈ కమిటీ సేకరించిన వివరాలపై అసెంబ్లీలో చర్చించనున్నారు. అలాగే పూర్తి స్థాయి బడ్జెట్ ను కూడా అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే జాబ్ క్యాలెండర్ ను సైతం ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే.. గతం లో అసెంబ్లీ సమావేశాలు హాజరు కానీ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వచ్చే అసెంబ్లీ సమావేశాలకు తాను తప్పకుండా హాజరవుతానని ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. మరి ఈ సమావేశాలు కేసీఆర్ హాజరవుతారా లేదా అనే ఆసక్తి నెలకొంది. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యే సరికి బీఆర్ఎస్ నుంచి మరికొంత మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చు కోవడంపై బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేసే అవకా శం ఉంది. ఇంకా జాబ్ క్యాలెండర్, అమలు కానీ గ్యారెంటీలపైప్రభుత్వాన్నినిలదీయాలనిబీఆర్ఎస్‌వ్యూహాలు రచిస్తోంది.






## రైతులకు ఇది పండుగ రోజు : భట్టి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** రైతులకు ఇది పండుగ రోజు అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లోకి రూ.1లక్షలోపు రుణం మాఫీ చేశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ మొత్తాన్ని ప్రభుత్వం పూర్తి చేయనుంది. ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు, కాంగ్రెస్ నేతలు సంబరాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు.ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. రూపాయి రూపాయి పోగు చేసి ఇచ్చిన మాట ప్రకారం.. రైతు రునమాఫీ చేసామని తెలిపారు. ఒకేసారి రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశామని తెలిపారు.



## రైతులకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నాం..!

**- రుణమాఫీలో హుస్నాబాద్ ద్వితీయ స్థానం - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**తెలంగాణ వీణ/హుస్నాబాద్,జూలై18:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.లక్ష రూపాయల లోను తీసుకున్న రైతులు హుస్నాబాద్ నియోజకవర్గంలో 18907 ఖాతాలు ఉన్నాయని, 18101 కుటుంబాలకు 106 కోట్ల 74 లక్షల రూపాయల రుణమాఫీ చేశామని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీలో హుస్నాబాద్ రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉందన్నారు. రుణమాఫీతో రైతులు పండగ జరుపుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతంగంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సుప్రీంకోర్టు జడ్జీలుగా కోటీశ్వరసింగ్, మహదేవన్ల ప్రమాణ స్వీకారం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జూలై18:** సుప్రీంకోర్టు జడ్జీలుగా జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్లు బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ గురువారం వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కొత్త నియామకాలతో మూడు నెలల తర్వాత సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల సంఖ్య 34కి చేరింది. ఏప్రిల్ 11న జస్టిస్ అనిరుద్ధబోస్ వేసవి సెలవులకు కొద్ది రోజుల ముందు జస్టిస్ ఎ.ఎస్.బోపన్నలు పదవీ విరమణ చేయడంతో రెండు పోస్టులు ఖాళీ అయ్యాయి. ఐదుగురు సభ్యులో కూడిన సుప్రీంకోర్టు కొలీజియం జులై 11న జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్. మహదేవాన్ల పేర్లను ప్రతిపాదించగా.. వారం రోజులలోపే కేంద్ర ప్రభుత్వం నియామకాలకు అనుమతినిచ్చింది. సుప్రీంకోర్టులో తొలిసారి ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్కు ప్రాతినిథ్యం దక్కిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రానికి చెందిన జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ మొదటిసారి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.


## వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి.. పెద్దవాగు వరద పరిస్థితిపై సీఎస్ సమీక్ష..



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడంతో గేట్లు ఎత్తడంతో దిగువ ప్రాంతంలో రైతులు వరద నీటిలో చిక్కుకుపోయారు. ఈ ఘటనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆ కలెక్టర్, ఎస్పీ, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో గురువారం సాయంత్రం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.సహాయ పునరావాస చర్యలపై సమీక్షించారు. డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ కార్యదర్శి రాహుల్ బొజ్జ హాజరయ్యారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రాణాపాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారన్నారు.పెద్దవాగు మూడుగేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాల్లోకి వరద నీరు ఒక్కసారిగా చేరాయని.. నీటిలో చిక్కుకున్న 28 మందిని రెండు హెలికాప్టర్ల సహాయంతో రక్షించి సురక్షింత ప్రాంతాలకు తరలిచామని కలెక్టర్ తెలిపారు. మరో 20 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని సీఎస్కు వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర రెస్క్యూ బృందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని చెప్పారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే ప్రక్రియ కొనసా గుతుందని కలెక్టర్ జితేష్ వివరించారు. ప్రజల ప్రాణాలు అత్యం త ప్రధానమని, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబం ధించి హైదరాబాద్ నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎస్ స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో మలబార్ సంస్థ పెట్టుబడులు రూ.7750 కోట్లు

**- మహేశ్వరం ఉత్పాదన కేంద్రంపై మలబార్ జ్యూయల్లరీ పెట్టుబడి రూ.750 కోట్లు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** 'మలబార్' సంస్థ మహేశ్వరంలో ఏర్పాటు చేసిన బంగారం, వజ్రాభరణాల తయారీ యూనిట్ దేశంలోనే అతిపెద్దదని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ ఉత్పాదన కేంద్రంపై ఇప్పటికే మలబార్ రూ.183 కోట్ల పెట్టుబడులు పెట్టిందని మంత్రి తెలిపారు. మూడేళ్లలో మొత్తం రూ.750 కోట్లు వెచ్చిస్తుందని చెప్పారు. గురువారం సచివాలయంలో మలబార్ గ్రూప్ ప్రతినిధులు శ్రీధర్ బాబుతో బేటీ అయ్యారు. ఏడాది చివరి నాటికి 1500 మంది ఉద్యోగులతో అభరణాల తయారీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. పరోక్షంగా మరో 1250 మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. జ్యూయెల్లరీ రంగంలో ఎంతో చరిత్ర ఉన్న మలబార్ సంస్థ స్థానిక స్వర్ణకారులకు నూతన డిజైన్లపై అవగాహన కల్పించి ఆదుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. మహేశ్వరం యూనిట్ లో 120 మంది మహిళలకు అభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేయడం పట్ల ఆయన మలబార్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ ను అభినందించారు. పూర్తి స్థాయి ట్రెయినింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన గ్రామీణ యువతకు అభరణాల తయారీ, మార్కెటింగ్ లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. మహేశ్వరం యూనిట్ కు ప్రత్యేక మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మౌలిక సదుపాయాలకు సంబంధించిన అన్ని పనులు నెల రోజుల్లోగా పూర్తి చేయాలని చెప్పారు. సమావేశంలో మలబార్ గ్రూప్ ఛైర్మన్ అహమ్మద్ తో పాటు సంస్థ ప్రతినిధులు కె.పి. అబ్దుల్ సలామ్. ఎకె నిషాద్,ఇలంగోవన్, నందకుమార్, షఫీఖ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉద్యోగాలు.. పరీక్షలకు సర్వం సిద్ధం..

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** సింగరేణి సంస్థలో ఎక్స్టర్నల్ పోస్టుల భర్తీకి అధికారులు సిద్ధమయ్యారు. మార్చి 1న విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనలో భాగంగా 10 కేటగిరీల్లోని 272 ఎక్స్టర్నల్ పోస్టుల భర్తీకి ఈ నెల 20, 21 తేదీల్లో హైదరాబాద్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరాం గురువారం తెలిపారు.మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేసినట్లు వెల్లడించారు. పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా, అభ్యర్థులు పరీక్షకు గంటన్నర ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఇక పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల పరీక్షకు ముందు, తర్వాత వారి బయోమెట్రిక్ వివరాలు సేకరించడం జరుగుతుందని వివరించారు.ఇక పోటీ పరీక్షల నిర్వహణలో అపార అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఈడీసీఎల్ వారి ఆధ్వర్యంలోనే పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం హైదరాబాద్ జంటనగరాల్లోని 12 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మోసగాళ్ల వలలో పడవద్దని, కష్టాన్ని నమ్ముకుని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు ప్రయత్నిస్తే వారి వివరాలను సంస్థ విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# ఆపద్బాంధవుడు మంత్రి తుమ్మల..

**- వరద ఉధృతిలో చిక్కిన 30 మందిని కాపాడటంలో తుమ్మల చొరవ పై ప్రశంసలు..**

**తెలంగాణ వీణ/అశ్వారావుపేట,జూలై18:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం నారాయణపురం - బచ్చువారిగూడెం మధ్యలో గల పెద్దవాగు లో గురువారం చిక్కుకుపోయిన రైతులను,కూలీలను కాపాడాలని కోరారు.తక్షణమే రంగంలోకి దిగిన ఆయన రెండు హెలికాప్టర్ లను పంపించారు. అశ్వారావుపేట మండలం నారాయణపురం కట్ట మైసమ్మ ఆలయం వద్ద వరదలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయట పడటం కోసం ఎదురు చూస్తోన్న వారికి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు రంగంలో దిగి ప్రాణ భిక్ష పెట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తో ఉన్న మంత్రి తుమ్మల కు వరదలో చిక్కిన వారి సమాచారం తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, సీ.ఎస్ శాంతి కుమారి తో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎస్పీ లు ఘటనా స్థలికి చేరుకుని అక్కడ సహాయ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశాలతో ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా కాపాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వాగులు వంకలు నదులు ప్రవాహం పై నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం గల మంత్రి తుమ్మల వరదల్లో ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడుగా నిలిచారని వరద నీటిలో నుంచి సురక్షితంగా బయట పడ్డ వారు లోతట్టు ప్రాంతాల వారు మంత్రి తుమ్మల గారిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తుమ్మల నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం పాలనలో తనదైన ముద్ర వేయడ



మే కాదు విపత్తుల కాలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఆపద్బాందవుడుగా మంత్రి తుమ్మల నిలిచారు అని చెప్పుకుంటున్నారు.

## రైతు రుణమాఫీ నేపథ్యంలో రాజీనామా సవాలుపై హరీశ్ రావు కీలక ప్రకటన

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** నేడు తెలంగాణలో మొదటి విడత రైతు రుణమాఫీ ప్రక్రియ సజావుగా జరిగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తానంటూ సవాలు విసిరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన విడుదల చేశారు.తనకు పదవులు కొత్త కాదని, రాజీనామాలు కొత్త కాదని పేర్కొన్న ఆయన ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు మంచి జరుగుతుందంటే తాను ఎన్నిసార్లైనా పదవులకు రాజీనామా చేయడానికి వెనుకాడబోనని అన్నారు. "మరోసారి చెబుతున్నా ఆగస్టు 15లోగా రాష్ట్రంలోని రైతులు అందరికీ రూ.2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం. చేయని పక్షంలో నువ్వు సిద్ధమా..?" అని సీఎం రేవంత్ రెడ్డికి మరోసారి హరీశ్ రావు సవాలు విసిరారు.'సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది తమరు' అని హరీశ్ రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కొడంగల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోయింది తమరంటూ ప్రస్తావించారు. " రేవంత్ రెడ్డి.. నిరంతరంగా పారిపోయిన చరిత్ర మీది. అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణ ప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది" అని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు.కాగా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానంటూ హరీశ్ రావు సవాలు విసిరారని, ఇవాళ రైతు రుణమాఫీ జరగడంతో మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో హరీశ్ రావు స్పందించారు.




## వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి. తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై18:** జవహర్ నగర్లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది.శునకాల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని వాదనల సందర్భంగా అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వాటన్నింటినీ సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదన్నారు.రోడ్లపై వ్యర్థాల కారణంగా కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని హైకోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించింది. వీధి కుక్కలను నియంత్రించేందుకు స్టెరిలైజ్ చేస్తున్నట్లు ఏజీ%% కోర్టుకు తెలిపారు. స్టేరిలైజ్ ద్వారా వీధికుక్కల దాడులను ఎలా ఆపుతారని హైకోర్టు ప్రశ్నించింది. కుక్కల దాడులను అరికట్టేందుకు ఆరు రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఏజీ తెలిపారు. జంతు సంక్షేమ కమిటీలతో రాష్ట్రస్థాయి కమిటీలు సమన్వయం చేసుకొని పరిష్కారం చూపాలని హైకోర్టు సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.



## ఎమ్మెల్యేకు సన్మానం



**తెలంగాణ వీణ, హైద్రాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీ వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎం పి టి సి లు శాలువాతో సన్మానించారు. గుందారం లో రైతు వేదికలో ముఖ్యమంత్రి టెలి ఖాన్ఫ రెన్స్ అనంతరం ఎమ్మెల్యే ను సన్మానించారు.మాజీ సర్పంచ్ లు రాజేందర్.బాజిరెడ్డి.ఒడ్డే శ్రీనివాస్.బాలయ్య.మధు సుధన్ తది తరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి టీఎస్‌పీ జేఏసీ వలిగొండ నరసింహా పాలాభిషేకం



**తెలంగాణ వీణ/ఓయూ:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ నాయకత్వంలో, రైతు సంక్షేమం కోసం వరంగల్ డిక్లరేషన్ ని ప్రతిష్టంగా అమలుపరిచేందుకు ఏకకాలంలో రైతు రుణమాఫీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా మునుముందు ప్రజా సంక్షేమంలో ఇచ్చినటువంటి ప్రతి గ్యారెంటీని అమలుపరుస్తారని ఆశిస్తూ, గురువారం రోజు ఆర్ట్స్ కాలేజ్ ముందు గౌరవనీయులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. మాట మీద నిలబడి హరీష్ రావు తన పదవికి రాజీనామా చేయాలని మరియు తెలంగాణ ప్రజలకి రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ,పేర్ల బాలు, నోముల శేషు, కొమ్మనబోయిన సైదులు యాదవ్, పార్దు, శేఖర్, శంకర్, మీసాల రవి, ప్రవీణ్ కుమార్ భారీ విద్యార్థులు ఎత్తున పాల్గొన్నాను.

## అశోక్ లీ ల్యాండ్‌లో రెండు వాహనాలు విడుదల




**తెలంగాణా వీణ, హైదారాబాద్:** నిజామాబాద్ రూరల్ పరిధిలోని గంగస్థాన్ లోని వేంకటేశ్వర ఆటో డీలర్స్ ఆద్వర్యం లోఅశోక్ లీ ల్యాండ్ వాణిజ్య వాహనాలలో మరో రెండు నూతన వాహానాలను గురువారం విడుదల చేశారు.డా స్ట్ ఎక్సెల్ అండ్ బడా డాస్ట్ ఎల్ ఎన్ టి వాహనాలను ఆర్టి ఎ.డి టి సి. ఉమా మహేశ్వర రావు.చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి విడుదల చేశారు. మొదటి వాహనం సలీం అనే వ్యక్తి కొనుగోలు చేశారు.ముఖ్య అతిథిగా కంపెనీ మేనేజర్లు కార్తీక్.బాల చందర్ విశ్వనాథ్ ఆధం మధు. తో పాటు కస్టమర్లు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యవసర కౌన్సిల్ సమావేశం

**తెలంగాణా వీణ,జవహర్ నగర్, జులై 18:** జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ దొంతగానీ శాంతి కోటేష్ గౌడ్అధ్యక్షతన జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.ఈ సమావేశంలోని 18 నెలలు బాలుడు కుక్కల దాడుల మరణించిన సందర్భంగా..జవహర్ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ కమిషనర్ మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మమ్మల్ని రెగ్యులర్ చేయాలి అంటూ ధర్నా నిర్వహించిన ఆశవర్కర్లు

**- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడించిన ఆశా వర్కర్లు - మద్దతు పలికిన సిపిఎం మండల నాయకుడు దుండి వీరన్న**

**తెలంగాణ వీణ/మరిపెడత,జూలై18:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడించిన ఆశ వర్కర్లు ఎంతో ఆశగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కి వినతి పత్రం అందివ్వాలని వెళ్లిన వాళ్లందరికీ నిరాశ ఎదురయింది అయినప్పటికీ గేటు ముందు బైఠాయించి వాళ్ళ నిరసన వ్యక్తం చేశారు వాళ్లకు కావాల్సిన డిమాండ్లు తీర్చే వరకు పోరాటం చేస్తాం అన్నారు.గత ఎన్నికల ముందు ఆశ వర్కర్లు డిమాండ్ చేసిన అటువంటివి గౌరవ వేతనం 18 వేల రూపాయలకు పెంపొందించి ఫిక్సిడ్ చేయాలి అని అలాగే గ్రామస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు




తగిన వేతనం తో పాటు అలాగే హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ఏఎన్ఎం పోస్టులలో మొదటి ప్రయారిటీ అనుభవం కలిగి ఉన్న ఆశ వర్కర్లకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మా గురించి మా కున్న సమస్యల గురించి మాట్లాడాలి అంటూ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ను యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరిపెడ మండల ఆశా వర్కర్లు అంత డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈరోజు విధులకు హాజరు కావడం లేదు అని కలెక్టర్ కి లేకను కూడా అందివ్వడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆశ వర్కర్ల పట్ల వివక్షత చూపకుండా సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల యూనియన్ నాయకులు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతు కళ్ళలో ఆనందం

**- సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంద - రైతు రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన మండల అధ్యక్షులు రమేష్**

**తెలంగాణ వీణ/నర్సింహులపేట,జూలై18:** రుణమాఫీ చేస్తానని రైతులకు ఇచ్చిన మాట సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ తెలిపారు.రైతు రుణమాఫీ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో హర్షం వ్యక్తం చేస్తూ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండలం కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సహాయం దేశంలోని మరే రాష్ట్రంలో





అందించలేదని తెలిపారు.రైతులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు.గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న రైతు రుణమాఫీ పథకం నేడు అమలు కావడంతో ప్రతి రైతు కళ్ళలో ఆనందం వెల్లి విరుస్తుందని రైతులు సంబరాలు జరుపుకొని సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ తీసి భానసంచారా లు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ,మరిపెట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూ ఖాన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిర్ర సతీష్,తోట సురేష్,దోమల యాదగిరి, ముఖేష్,వీరన్న, రాజేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న,కొంపెల్లి యాకన్న, శ్రీను,వీరన్న, మధుకర్ రెడ్డి,గౌని యాదగిరి, పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి,ఏరా నాగి రమేష్,అల్వాల శ్రీనివాస్,ఏరా నాగి వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రూ.28.5కోట్ల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ/శేరిలింగంపల్లి,జూలై18:** శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి తాండలో రూ.2 8.5 కోట్ల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లైఓవర్ పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,ఆర్ అండ్ బీ అధికారులు మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ..ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ ప్రాంతాలు,రద్దీగ ఉండే ప్రాంతా కావడంతో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం,ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగినది అని అన్నారు.ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన గోపన్ పల్లి తాండ, తెల్లాపూర్, నల్లగండ్ల ప్రాంతాల్లోని ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తగ్గనున్నాయని అన్నారు. గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారం లో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని ,గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్లు పొడవు మరియు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు గల మొత్తం 16 నెంబర్స్ స్పాన్స్ తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, తెలియచేసారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఇప్పటికే ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించి తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వెళ్లే విధంగా పలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రస్తుత ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్



రెడ్డి,ఆర్ అండ్ బీ అధికారులు డీఈ సీతారామయ్య , ఏ ఈ అజయ్ కుమార్,జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ శ్రీనివాస్,డిఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్,ఏఎంఓ హెచ్ నగేష్ నాయక్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షుడు తిరుపతి,సీనియర్ నాయకుడు శేఖర్,ప్రభాకర్,ప్రకాశ్, శ్రీరాములు,రమేష్,రాజు,నర్సింగ్ నాయక్,నరేష్, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతు రుణమాపీ విడుదల విక్షిస్తున్న రైతులు

**- సంబరాలు జరుపుకున్న రైతులు**



**తెలంగాణ వీణ/పెద్దవంగర,జూలై18:** మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ ఒక్క లక్ష రూపాయలు రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని వీడియో కన్ఫరేన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ని అధికారికంగా ప్రారంభించారు రైతులు సంబరాల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.. రైతును రాజును చెయ్యడమే తమ ప్రభుత్వ లక్ష్యం, లక్షల మంది రైతుల కండ్లల్లో ఆనందం చూస్తున్నాం, పేదల ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇచ్చిన మాట నిలుబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం, మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15 వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తారని తెలిపారు, ప్రజాలతో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు డిసిఓ వెంకటేశ్వర్లు,మండల స్పెషల్ ఆఫీసర్,స్థానిక తహసీల్దార్ మహేందర్,ఎంపీడీఓ వేణుమాధవ్,నోడల్ ఆపిసర్ స్వామి,ఏఈఓ లు మండలం లోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టుల సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం

**- జాతీయ కౌన్సిల్ సభ్యులు తీగల కృష్ణారెడ్డి**



**తెలంగాణ వీణ/తొర్రూర్ రూరల్,జూలై18:** తెలంగాణా యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు (143)ల సభ్యత్వం నమోదు ను ప్రారంభించినట్లు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు తీగల కృష్ణారెడ్డి,టెంజు జిల్లా అధ్యక్షులు జలకం శేఖర్, లు తెలిపారు.గురువారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించి వారు మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్ట్ ల పాత్ర ఎంతో ఉందని మొదటి సారిగా అల్లం నారాయణ అధ్యక్షులు గా జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిధులు కేటాయించి జర్నలిస్ట్ లను ఆదుకున్న సంఘం అని చెప్పారు.జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఆసక్తి ఉన్న జర్నలిస్ట్‌లు సభ్యత్వం నమోదు,పాత సభ్యులు రెన్యూయల్ చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవరకొండ కృష్ణ ప్రసాద్,గజ్జెల వినోద్ రెడ్డి,ఇమ్మడి రాంబాబు,తాటి కొండ సదాశివరావు,సాదు సుమన్,బందు శ్రీధర్,ఆకుతోట యాకన్న,సిరికొండ విక్రమ్,గట్టు కిరణ్, పంతం సురేందర్,మహేష్,ఎండి అమిర్,అంకం సురేష్, రాయిశెట్టి ఉపేందర్,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.







## అక్రమ నిర్మాణాల కూల్చివేత....

**తెలంగాణవీణ, కీసర :** అక్రమ నిర్మాణాలను చేపడితే సహించేది లేదని నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కావ్య హెచ్చరించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఐదు షెడ్లు, నాగారంలో షెడ్డును తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల మేరకే నిర్మాణాలు చేపటలన్నారు . మున్సిపల్ అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలని ,లేని పక్షంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు . కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కీసర పోలీసులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ నగర మేయర్‌కు అభినందనల వెల్లువ...



**తెలంగాణవీణ, జవహర్ నగర్:** బోడుప్పల్ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన యువ నాయకుడు తోటకూర అజయ్ యాదవ్ ను గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తన నివాసంలో కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్న వయసులో అజయ్ యాదవ్‌కు మేయర్ బాధ్యతను అప్పగించిందని , సీఎం గారు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగర అభివృద్ధిలో దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలన -కార్పొరేట్ రాజ్యలక్ష్మి


తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో కాకతీయ నగర్ సాయి రం బేకరి లైన్‌లో నూతనంగా రూ.22 లక్షల నిధులతో మంజూరైన సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పనులను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ...నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ నాణ్యతతో కూడిన రోడ్లు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృద్ధి చేసుకోగలిగాం అని అలాగే కాంట్రాక్టర్ కి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ నాణ్యత పరిమాణాలలో ఏమాత్రం తగ్గకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సాగర్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్,జిల్ల నాయకులు శ్రుకేష్ గౌడ్ , సాయి సురేష్ , జగదీష్ చారీ, భార్గవ్ , కాలనీవాసులు విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# దేశ చరిత్రతో... రైతు రుణమాఫీ చారిత్రాత్మకమైంది..

### - సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం...

**తెలంగాణవీణ, జవహర్ నగర్:** దేశ చరిత్రతో రైతు రుణమాఫి చారిత్రాత్మకమైనదనీ, రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అంబేద్కర్ విగ్రహం క్షీరాభిషేకం నిర్వమించారు. కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న రుణమాఫి నిర్ణయం చారిత్రాత్మకమైందన్నారు. రైతు రుణమాఫిని దశల వారీగా రెండు లక్షల రుణమాఫిని ఆగష్టు నెలలోపే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని కచ్చితంగా నేరవేరుస్తారని అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడ దాక్కున్నారో బయటకు వచ్చి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నవీన్ కుమార్, సీనియర్ నాయకుడు కల్లెపల్లి సదానంద్, రజిత గోపాల్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్‌తోపాటు




సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమేంధర్ గౌడ్. .. ఆయన మాట్లాడుతూ..రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి బట్టి విక్రమార్క మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కిఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కృతజ్ఞతలు తెలుపుతూ.. యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వరకు ర్యాలీ గా వెళ్లి స్వామివారి పాదాల చెంత ముఖ్యమంత్రివర్యులు ఉప




ముఖ్యమంత్రి జిల్లా మంత్రివర్యులు ఎమ్మెల్యే కి ఎంపీ పాలాభిషేకం చేసిన పార్టీ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు భందరపు బిక్షపతి గౌడ్ఎంపీపీ చీర శ్రీశైలం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులుకౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్





గౌళికర్ అరుణ రాజేష్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ బిట్టు సరోజ హరీష్,, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ తాడపత్రి ఆంజనేయులు సుదుగు శ్రీనివాస్ రెడ్డి గుండు నరసింహ గౌడ్ ములుగు శ్రీరాములు గుండు జ్యోతి గౌడ్లుండ్లపల్లి నరసింహ గౌడ్ గుడ్ల నరేష్ కుమార్బరిగె రామచందర్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ అభ్యర్థుల ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి

**తెలంగాణ వీణ/ఓయూ:** నిరుద్యోగ అభ్యర్థుల ఆవేదనను, ఆందోళనను ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్థం చేసుకుని ఒక మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటివరకు వివిధ శాఖల్లో వివిధ రకాల ఉద్యోగాలు సాధించాలని ఎన్నో ఏళ్లుగా కలలు కన్న నిరుద్యోగ విద్యార్థుల ఆశలను భంగపరచకుండా వెంటనే తగిన నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రిమండలి నిరుద్యోగ అభ్యర్థుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రకటనలు చేయాల్సిన అవసరం ఉంది. గ్రూప్ -1 ప్రాథమిక పరీక్ష నుంచి మెయిన్ పరీక్షకు ఎంపిక చేయడంలో ఒకటి నిష్పత్తి 50 నుంచి ఒకటి నిష్పత్తి 100కు పెంచాల్సిన అవసరం ఉంది. దీనివలన ఎంతోమంది ఎన్నో వేల మంది అభ్యర్థులు తమ పోటీ తత్వాన్ని పరీక్షించుకొని ఉద్యోగం వస్తదా ...?రాదా..? అని తెలుసుకునే సమయం వస్తున్నది. అంతేకాకుండా కొద్దిమంది మధ్య పోటీ పెట్టడం సరైన సంఖ్యలో పోటీ పెట్టినట్లు కాదు. మూడు లక్షల మంది హాజరైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో కేవలం 32, 000 మందిని ఎంపిక చేయడం సరి కాదు. పోటీ ఎప్పుడైనా సమవుజ్జిగా... సమంజసంగా ఉండాలి ఇదే యుద్ధ నీతి.... పోటీ పరీక్షల్లో విజయం సాధించడం కోసం గత ఎన్నో ఏళ్లుగా పుస్తకాలతో కుస్తీ పడుతున్న లక్షలాది మంది విద్యార్థులు గ్రూప్-1 పరీక్ష రాయడం కోసం గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గడచిన సమయాన్ని... పోయిన కాలాన్ని ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. అలాగే పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా గ్రూప్ వన్ పరీక్షలో ఒకటి నిష్పత్తి 100 ఇచ్చిన విషయాన్ని గమనించాలి. ఇలాంటి కారణాల వల్ల గ్రూప్ వన్ పోస్టులను సాధించాలనుకుంటున్న వేలాదిమంది అభ్యర్థుల కోసం (1:100 ) ఒక్కో పోస్టు కోసం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం వల్ల మరో 32,000 మంది అభ్యర్థులకు అవకాశం దక్కుతుంది. దీంతో 64,000 మంది అభ్యర్థులు గ్రూప్ వన్ మెయిన్ పరీక్ష కోసం సిద్ధమవుతారు. ఇదే అసలైన గ్రూప్ -1 పోటీపరీక్షగా రాష్ట్ర చరిత్రలో నిలవబోతోంది. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ వన్ లో పోస్టుల సంఖ్యను పెంచి నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు రాని సమస్య ఇప్పుడు 100 కు పెంచడం వల్ల వస్తుందని చెప్పడం సరైంది కాదు... సహేతుకం కాదు. ఒకవేళ ఏమైనా సమస్య వస్తుంది అనుకుంటే న్యాయ నిపుణులతో ముందే చర్చించి అలాంటి సమస్య రాకుండా... చూడడం లేదా దాన్ని సరైన విధంగా ఎదుర్కొనే విధంగా ప్రభుత్వం సిద్ధపడటం చేయాలి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరుద్యోగ అభ్యర్థులకే కాకుండా పౌర సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రుల కూడా ఒక నమ్మకం ...విశ్వాసం ఏర్పడుతుంది. గ్రూపు-1 అనే పరీక్ష ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మొదలుకొని రాష్ట్ర విభజన అనంతరం కూడా తెలంగాణలో





పరీక్ష జరగకుండా అనేక అభ్యంతరాలు వచ్చి ఎంతోమంది నిరుద్యోగుల ఆశలను నిరుత్సాహ పరచడమే కాకుండా ఇప్పటికే కొన్ని వేల మంది పోటీ నుంచి తప్పుకుని తమకున్న పరిస్థితుల నేపథ్యంలో జీవనోపాధి కోసం పలు రంగాల్లో పనిచేస్తూ తమ జీవనాన్ని గడుపుతున్నారు ఈ నష్టం ఆ అభ్యర్థులకు పూడ్చలేనిది. అందువల్ల ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి గ్రూప్ -1 పై నిరుద్యోగ అభ్యర్థుల ఆకాంక్షల మేరకు నిర్ణయాన్ని ప్రకటించాలి. అలాగే గ్రూప్ -1 పోస్టుల భర్తీలో రిజర్వేషన్ల విధానం సరైన విధంగా ఉండాలి గ్రూప్ -1 లో కొన్ని స్పెషలైజేషన్ పోస్టులలో ఆయా సబ్జెక్టుల వారికే అవకాశం ఇవ్వాలి. ఉదాహరణకు వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు వాటిలో గతంలో ఇచ్చిన విధంగా సోషియాలజీ, సోషల్ వర్క్, ఎల్.ఎల్.బి డిపార్ట్మెంట్ల వారికి మాత్రమే మెయిన్స్ పరీక్ష రాసే అవకాశం ఇవ్వాలి. ఇకపోతే గ్రూప్- 2 అండ్ గ్రూప్ -3 పరీక్షలకు సంబంధించి పోస్టుల సంఖ్యను పెంచాలని నిరుద్యోగులనే న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలించి వెంటనే నిర్ణయాన్ని ప్రకటించాలి. గత ప్రభుత్వ హయాంలో అరకోరగానే గ్రూప్-2 పోస్టులను కేవలం 1000 మాత్రమే భర్తీ చేసిన వ విషయం విధితమే. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వేలాది సంఖ్యలో గ్రూప్- 2 పోస్టులను భర్తీ చేస్తారనుకుంటే అది జరగకపోవడం వల్ల ఎంతోమంది నిరుద్యోగులు నష్టపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్- 2 పోస్టులు రెండువేల వరకు పెంచాలని, గ్రూప్ -3 పోస్టులను మూడు వేల వరకు పెంచాలని నిరుద్యోగ అభ్యర్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థులు ఒకవైపు అయితే... మరోవైపు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉద్యోగ వయస్సు కూడా దాటుతున్నటువంటి క్రమంలో మరో గ్రూప్-2, గ్రూప్ -3 నోటిఫికేషన్లు అనకుండా. మభ్యపెట్టకుండా ఈ పోస్టుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. లక్షలాదిమంది అభ్యర్థులు పోటీ పడుతున్న తరుణం ఒకవైపు అయితే... మరోవైపు ఏళ్ల తరబడిగా ఈ పోస్టులన్ భర్తీ చేయకుండా ఉన్న నేపథ్యము ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో నిరుద్యోగ అభ్యర్థుల న్యాయపరమైనటువంటి కోరిక పోస్టులను సంఖ్యను పెంచాలి. దీన్ని అర్థం చేసుకొని ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి. గత ప్రభుత్వము తీరుతెనుల వల్ల లక్షలాదిమంది నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయారు. అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అర్థం చేసుకొని... ఆశపడి ... నమ్మకంతో గత 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇదే లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని తాము ఓటు వేయడమే కాకుండా తమ తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఒప్పించి మెప్పించి... బతిలాడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించారు. నేడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నదంటే . ఇందులో నిరుద్యోగ అభ్యర్థుల పాత్ర ఎంతో ఉందని చెప్పవచ్చును. ఇలాంటి తరుణాన్ని కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుని ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ప్రయత్నించాలి అప్పుడే కాంగ్రెస్ పార్టీ హామీలకు మేనిఫెస్టోలకు విలువ ఉంటుంది రానున్న కాలంలో ఆ పార్టీకి ఆదరణ ఉండే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో రానున్న ఎన్నికల వరకు వేచి చూడాల్సిన అవసరం లేదు ఇకనుంచి రాష్ట్రంలో నిరుద్యోగ అభ్యర్థులే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషిస్తారు. నిరుద్యోగ అభ్యర్థులు చేసే ఉద్యమాలకు ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆగ్రహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూడాల్సి వస్తుంది. రాష్ట్రంలో నిరంతరం నిరుద్యోగ అభ్యర్థుల ఆగ్రహ జ్వాలలకు గురికాకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రూప్-2, గ్రూప్ -3 పోస్టుల సంఖ్యను పెంచి పరీక్షలను వాయిదా వేయాల్సిన అవసరం ఉంది. ఇక మహిళ- శిశు సంక్షేమ శాఖలో గత ప్రభుత్వము సిడిపిఓ, ఈవో పోస్టుల కోసం రాత పరీక్షలు నిర్వహించింది . ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరగాయని అనేక ఆరోపణలు ఉన్న మాట వాస్తవమే. అందువల్ల ఈ పోస్టుల రాత పరీక్షలు కూడా రద్దుచేసి సిడిపిఓ,ఈఓ పోస్టుల భర్తీ కోసం నూతన నోటిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. వ్యాస రచయితలు:1.నక్క పార్వతి యాదవ్, రీసర్చ్ స్కాలర్ ఇన్ సోషల్ వర్క్, ఉస్మానియా యూనివర్సిటీ, 2.నక్క పద్మ యాదవ్, రీసెర్చ్ స్కాలర్ ఇన్ సోషియాలజీ, ఉస్మానియా యూనివర్సిటీ

శుక్రవారం 19 జూలై 2024

తెలంగాణ వీణ

హైదరాబాద్



# ఓయూలో కాంగ్రెస్ యువ నాయకుల సంబురాలు

**- తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మకం**

**- రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు**





**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ జేఏసీ చైర్మెన్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి మరియు మల్లు భట్టి విక్రమార్క ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ ఈ రోజు మొదలుపెట్టింది అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రైతుల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా రైతు సంఘర్షణ సభ వేదికగా వరంగల్ డిక్లరేషన లోభాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు శ్రీమతి సోనియా గాంధీ రేవంత్ రెడ్డి తుక్కుగూడలో ప్రకటించినట్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేస్తాం అని ఇచ్చిన మాటను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపించింది అని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారు, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలువబోయే మహత్తర కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం ఈ రోజు శ్రీకారం చుట్టింది. ఈ రోజు ఒక లక్ష వరకు రుణమాఫీ నేరుగా రైతు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పులిగంటి వేణుగోపాల్ కాంగ్రెస్ యువజన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంతటా నేడు రైతులలో ఒక పండగ వాతావరణం నెలకొంది. అంతేకాకుండా ఈ నెల చివరి వరకు లక్షన్నర రూపాయలు మరియు ఆగస్ట్ 15 వరకు రెండు లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది అని అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వం రైతులు మరియు పేద ప్రజల పక్షమే అని వారి సంక్షేమ మే లక్ష్యంగా పని చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రవీణ్, యుగంధర్, భాస్కర్, రాజేందర్, కుమార్, జోషి, అజయ్, శ్రీనివాస్, ప్రశాంత్, రాము, మహేష్, సంతోష్, వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి ఓయూ జేఏసీ డా. మరుపల. కుమారస్వామి పాలాభిషేకం




**తెలంగాణ వీణ/ఓయూ:** ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే విదంగా 2 లక్షల ఋణ మాఫీ ఒకే దఫాలో ఋణ మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. అయిన ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. కృతజ్ఞతలు తెలుపుతూ.. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు డా. మరుపల. కుమారస్వామి. ఆద్వర్యంలో ఓయూ జేఏసీ తరుపున ఘనంగా ముఖ్యమంత్రి మరియు కమిటి నాయకులకు పాలభిషేకం చేశారు.దినికి గాను గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సం.రాలు రైతులను మభ్యపెట్టి, పండించిన పంటకు కూడా సరైన మద్దతు ధరను చెల్లించక పోగా, ఋణ మాఫి కూడా నాలుగు దఫాలో చేస్తానని చెప్పి ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి రైతులను మరియు రాష్ట్ర జనాలను నోట్లో మట్టి కొట్టారు. కాని కాంగ్రెస్ ప్ర భుత్వం చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొని ఒక ధపాలో ఋణ మాఫి చేసి చూపించి, దేశ చరిత్రలో నిలిచిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వం మురియు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఆయనకు మద్దతు తెలిపిన పాలకులది. అనీ డా మరుగుల కుమారి స్వామి ఆయన బృందం సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు డా. కే. ఎలెందర్, టి కే. కుమారస్వామి, డా. పలిగోడ, నర్సింహ కొన్నున బోయిన సైదులు. ఎస్ డి రహమాన్ పాల్గోన్నారు.



# విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవవాహన సదస్సు..

**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కంటోన్మెంట్ పరిధి బొల్లారం రిసాల బజార్ లో ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం బేగంపేట ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ ఎ సి పి శంకర్ రాజు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ ఎలా అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని, అంతే కాకుండా రోడ్డు భద్రత, నియమాల గురించి వారి యొక్క బోధనాంశాలలో కూడా చేర్చాలన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలని, పిల్లలు రోడ్డు దాటనప్పుడు ఏ విదమైన జాగ్రత్తలు పాటించాలనే విషయాలను తెలియజేసారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంచుకొని వాటిని పాటించాలని అన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి క్షుణ్ణంగా వివరించారు. రోడ్ దాటునప్పుడు తప్పకుండా జీబ్రా లైన్ వద్ద మాత్రమే రోడ్ దాటాలని, ఫుట్ పాత్ లను ఉపయోగిం చుకోవాలన్నారు. సిగ్నల్ జంప్ చేయరాదని, అందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహానాలు నడుపుతున్నారని ఇది చట్టరీత్యా నేరం అని తెలిపారు.ఈ కార్యక్రమములో సుమారు 150 మంది విద్యార్థుల తో పాటు, హెడ్ మాస్టర్ సునీత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్‌ని కలిసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మల్కాజిగిరి నియోజకవర్గంలో నీటి సరఫరా మెరుగ్గా అయ్యేందుకు, ఎత్తు ప్రాంతాలైన దయానంద్ నగర్, మల్లిఖార్జున్ నగర్ , గౌతమ్ నగర్ హనుమాన్ పేట్, ఏకలవ్య నగర్, అయ్యన్ నగర్ గౌతమ్ నగర్లో 5 ML RCC GLSR రిజర్వాయర్ నిర్మించాలని, నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిర్గుండా జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్,అమీనుద్దీన్, ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో పల్లవి మోడల్ స్కూల్



**తెలంగాణ వీణ, ఉప్పల్:** పల్లవి మోడల్ స్కూల్ తమ విద్యార్థులు, సిబ్బందిలో పర్యావరణ స్పృహను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది స్కూల్ యాజమాన్యం. పల్లవి మోడల్ స్కూల్ తన క్యాంపస్, పరిసర ప్రాంతాలలో సీనియర్ ప్రిన్సిపాల్ సునీర్ నాగి, జూనియర్ ప్రిన్సిపాల్ శ్రీమతి విద్యా రావు, వైస్ ప్రిన్సిపాల్ సుసాన్ జాన్ పర్యవేక్షణలో మొక్కలు నాటారు. సీనియర్ ప్రధానోపాధ్యాయురాలు షిరిన్ మాధురి, జూనియర్ హెడ్ మిస్ట్రెస్ రీనా సజన్, ప్రీ-ప్రైమరీ ఇంచార్జి మనీందర్ కౌర్‌తో పాటు పాఠశాల ప్రతిష్టాత్మక విద్యార్థి సంఘంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. పాఠశాల మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యార్థిలోకంలో పర్యావరణ బాధ్యత భావనను నింపుతున్నారు.విద్యార్థులు జీవవైవిధ్యం యొక్క ప్రాముఖ్యత, పరిరక్షణ వ్యూహాలు, వాతావరణ మార్పులను తగ్గించడంలో చెట్ల పాత్రను తెలుసుకుంతున్నారు. వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ప్రాక్టికల్ యాక్టివిటీల ద్వారా విద్యార్థులు పర్యావరణానికి నిర్వాహకులుగా మారడానికి యాజమాన్యం ప్రోత్సహిస్తోంది.క్యాంపస్‌లో పచ్చని ప్రదేశాలను విస్తరించడం, వ్యర్థాలను తగ్గించే వ్యూహాలను అమలు చేయడం, పాఠ్యాంశాల్లో పర్యావరణ విద్యను మరింత సమగ్రపరచడం వంటి ప్రణాళికలు ఉన్నాయి.వనమహోత్సవం పట్ల పాఠశాల యొక్క నిబద్ధత స్థిరమైన భవిష్యత్తును సృష్టించేందుకు అంకితభావాన్ని ఉదహరిస్తుందన్నారు.పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తులను పెంపొందించడం ద్వారా, కమ్యూనిటీ-వైడ్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా, పాఠశాల పర్యావరణహితంగా పనిచేస్తుందని యాజమాన్యం పేర్కొంది.



# అజుద హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం





**తెలంగాణ వీణ, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర లో డా.భరత్ కాంత్ రెడ్డి మడడి నూతనంగా ఏర్పాటు చేసిన అజుద హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి అజుద హాస్పిటల్స్ ని ప్రారంభించిన మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా.ఎస్. మల్లారెడ్డి,మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,రంగా రెడ్డి,మాణిక్ రెడ్డి,రాజి రెడ్డి,శివాజీ రాజ్, ఎం. ఎస్.వాసు,సంపత్,సుబ్రహ్మణ్యం,వీరం శెట్టి, సుధాకర్, హనుమంత్, నవీన్,మూర్తి,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నందు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస్, మహేష్,ఈశ్వర్,రాజకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ రోడ్డు పనుల కార్పొరేటర్ పరిశీలన...



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో జరుగుతున్న సిసి రోడ్ పనులను మున్సిపల్ ఏఈ మధురిమతో కలిసి కార్పొరేటర్ సునీత యాదవ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం 80 లక్షల నిధులు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేశారని, జనవరిలో ప్రారంభించామని, సగం రోడ్డు వేసి కాంట్రాక్టర్లకు బిల్లు లు రాలేదని నిలిపి వేశారు. అధికారులకు ఒత్తిడి చేయడంతో ప్రజల ఇబ్బందుల్లో దృష్టిలో పెట్టుకొని తిరిగి ప్రారంభించారన్నారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయిబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నేత, కార్యదర్శి శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి నాయకుల పాలాభిషేకం

**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** రైతు రుణమాఫీ పథకాన్ని అమలుచేస్తున్న సందర్భంగా గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లిపాలాభిషేకంలిచేసి టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్,ఉమేష్ సింగ్,యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, సనాది శంకర్,సురేష్ సింగ్,కన్నే మాల నాగరాజు, సత్యమూర్తి,బాబు,సత్యనారాయణ,బ్రహ్మయ్య,చెన్నరెడ్డి, రొజా రమణి,లత,మైముదా బేగం,శారదా,కనకలక్ష్మి,మంద భాస్కర్,మెహిన్,శంకర్ రావు,భాగ్యరాణి,యాదగిరి ఇస్తారి,హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం...

# జనరల్

శుక్రవారం 19 జూలై 2024

## భవానంద ఆశ్రమంలో రామకోటి రామరాజు దంపతులు ప్రత్యేక పూజలు



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మర్కుక్ మండలం భవానందాపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలోని 93వ ఆషాడ ఉత్సవాల్లో భాగంగా శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పుష్ప దంపతులు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ పాండురంగని కరుణ కటాక్షాలతో పాడిపంటలు సమృద్ధిగా పండి రైతు చల్లగా ఉండాలని కోరారు. హరేరామ హరేకృష్ణ నామ స్మరణ చేయడం వల్ల మనస్సుకు మనశాంతి కలుగుతుందన్నారు. రామ నామ స్మరణ సర్వ పాప హరణ అన్నారు. కడవరకు తోడుండేది రామనామం ఒక్కటే అన్నారు. ఆలయ అర్చకులు కులకర్ణి రఘు, కొండకండ్ల పవన్ కుమార్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి తృతీయ బహుమతి అందుకున్న విద్యార్ధిని



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన డ్రాయింగ్ పోటీలో ( పోస్టర్ మేకింగ్ ) లో చెరియల్ మడలంలోని ( జడ్పీహెచ్ఎస్ ) నాగపురి పాఠశాలలో 8th ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థిని భీమనపల్లి దీక్షిత జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి జిల్లా విద్యా అధికారి ఈ . శ్రీనివాస్ రెడ్డి . సెక్టో రియల్ అధికారి భాస్కర్ స్థానిక గెజిటెడ్ హెచ్ఎమ్. విజయ్ కుమార్ న్యాయ నీర్ణేతలు లత, రామకృష్ణ, చేతుల మీదుగా అందుకున్నారు బహుమతి సాధించిన విద్యార్థిని, గైడ్ ఉపాధ్యాయులు స్వర్ణ కుమార్, లక్ష్మణ్ ను పాఠశాల హెచ్ఎమ్. ఎలికట్టే ఐలయ్య మరియు ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి . పద్మ . నిరుపమ. విజయ్ కుమార్. మనోజ్ కుమార్. ప్రకాష్‌రెడ్డి. మాధవి. కనక లింగం . రాజేశ్వరి అభినందించారు.

## నియోజకవర్గంలోని సమస్యలు,పెండింగ్ పనులు పూర్తి చేయాలని గ్రేటర్ కమిషనర్‌కు మల్కాజ్గిరి ఎమ్మెల్యే వినతి

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి:** మల్కాజిగిరి నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం గురువారం అందజేశారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యల పెండింగ్ పనులు పూర్తి చేయాలని కొత్తగా జరగవలసిన అభివృద్ధి పనులు ప్రతిపాదనలు అక్రమ నిర్మాణాలను అరికట్టాలని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పనికిరాకుండా పోయి ప్రజలు ఇబ్బందులకు అవకాశం ఉందని వినతిపత్రంలో తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిర్గుండా జగదీష్ గౌడ్, బిజెపి నేతలు మేకల రాము యాదవ్, అమీరుద్దీన్, ఉపేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ చెప్పింది చేస్తది : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**తెలంగాణా వీణ, హైదారాబాద్:** కాంగ్రెస్ పార్టీ మాట తప్పకుండా చెప్పింది చేస్తాదని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామంలో నీ రైతు వేదికలో రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కన్పరెన్స్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన రైతుల నుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక నమ్మకం, తెలంగాణా ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయే నన్నారు. కే సి ఆర్ అప్పుల పాలు చేసిన తెలంగాణా ను ఇప్పుడిప్పుడే సర్దుకుంటున్నామని, నేడు రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, ఎందుకింత నిర్లక్షం చేశారని ఎమ్మెల్యే వివరించారు. నేడు తెలంగాణలో రెండు మూడు లక్షల అప్పులున్న రైతులను కూడా కె సి ఆర్ అడుకోలేదని సి ఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఇంత అప్పులున్నా, నేడు ఆర్టీసీ బస్ లు రెండువేల కోట్లతో ఫ్రీ గా చెల్లించి, ఉచిత బస్సు ప్రయాణం చేయిస్తున్న ఘనత రేవంత్ దే



నన్నారు. ఉచిత 6 గ్యారెంటీ లతో పాటు రైతులకు విద్యుత్తు, 5 వంధలకే సిలెండర్, రాబోయే రోజుల్లో 5 వంధల బోనస్, అందించిన ఘనత రేవంత్ రెడ్డి దే నన్నారు. కే సి ఆర్ డబుల్ బెడ్ రూం అన్నాడు. 3 ఎకరాల భూమి అన్నాడు ఇచ్చిండా, అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రుణ మాఫీ గురించి ప్రతి ఒక్కరు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. బీ జె పీ వారు



పార్టీలో చేరితే టి ఆర్ ఎస్ వారికి ఎందుకు సంబరాలు అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీలు తోడు దొంగలు. బీ జె పీ వారు దేశ ద్రో హులు అని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. నాయకులు మునిపెల్లి సాయిరెడ్డి. ముప్ప గంగారెడ్డి. బాగారెడ్డి. కిరణ్ దాసరి ఒడ్డెన్న లు రైతుల నుద్దేశించి మాట్లాడారు. సొసైటీ చైర్మెన్ లు శ్రీధర్. పైసా స్వామి. మోహన్ రెడ్డి. శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్‌లో చేరడం జరిగింది

**- పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తాం: దండు కిరణ్ మిత్ర బృందం**



**తెలంగాణవీణ, కూకట్‌పల్లి:** గురువారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్



రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అద్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ లో చేరిన దండు సాయి కిరణ్, మరియు వారి మిత్రబృందం ,దండు సాయికిరణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని, పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో మేము కూడా భాగమై ఉండాలని ఉద్దేశంతో మా యూత్ అందరం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, ఇకమీదట కాంగ్రెస్ పార్టీని మా యూత్ ఆధ్వర్యంలో మరింత ముందుకు తీసుకెళుతామని తెలియజేశారు, ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని అందులో ముఖ్యంగా యువత , అలాంటి యువత ముందుకు వస్తున్నందుకు పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దండు కిరణ్ తో పాటు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తులు రాయపాటి వెంకటేష్, అజయ్, కృష్ణ, సురేష్, అమర్, శ్రీను, శేఖర్, ప్రకాష్ , కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్పారెడ్డి, కోప్పి శెట్టిదినేష్, శ్రీకాంత్, పటేల్ శివ, కుక్కల రమేష్, జాంగిర్ , అస్లాం, మాధురి ,రాము, చున్ను పాష, నయీమ్ ,నజీర్, ఆయాజ్, అబ్దుల్లా, రేష్మ, సంధ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు,

# ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించి చూపించారని మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో పంట రుణమాఫీ చేస్తున్న తరుణంలో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తొలిరోజే 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. దశబ్ద కాలం నుండి రైతు



రుణమాఫీ జరగక రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో మర్కుక్ మండలంలో 1543 మంది రైతులకు మొదటి దశలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ విషయమని అన్నారు. రానున్న 15 రోజుల్లో మిగతా రైతుల రెండు లక్షల రుణమాఫీ కూడా ఏకకాలంలో చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు క్రాంతి కుమార్, నర్సింలు, జితేందర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, తిరుపతి రెడ్డి, నరాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా రెవెన్యూ అధికారినికి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ వినతి

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరి ప్రియా ని కలిసి వినతి పత్రం అందజేశారు. వినయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఉపాధి కోసం రూ. 2 లక్షల 50 వెలు లోన్ ఇచ్చి మీ సేవా సెంటర్లను ఏర్పాటు చేయిస్తున్నారు. కావున వికలాంగులు కూడా చదువుకొని ఎలాంటి ఉద్యోగం లేక కేవలం పెన్షన్లు పైన ఆధార పడి బ్రతుకుతున్నారు. వికలాంగులకు కూడా మొదటి ప్రాధాన్యత ద్వారా మీ సెంటర్లు ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది. అదే విధంగా 5 శాతం జిఒ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది. అందుకు అధికారిని స్పంచింది మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వై. రాము పాల్గొన్నారు



# ఆటా పాటలతో అంగన్వాడి విద్య-సంధ్య

**తెలంగాణ వీణ/లాలాపేట:** ప్రైవేట్ స్కూల్ వద్ద... అంగన్వాడి ముద్దు, ఇక్కడ ఆటా పాటలతో కూడిన విద్యను బోధిస్తున్నామని కావునా ప్రజలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలనీ ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య అన్నారు. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు చేపట్టిన అమ్మ మాట-అంగన్వాడి బాట పేరుతో గురువారం శాంతినగర్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ అందిస్తున్న సేవలను తెలియజేస్తూ నూతన పిల్లల నమోదు చేయాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రకృతి సందర్శన కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకాన్ని అంగన్వాడి చిన్నారులు ఎ తిలకించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి స్కూల్ చంద్రమణి, స్థానిక మహిళలు, తల్లులు పాల్గొన్నారు.





## విడాకులు ప్రకటించిన హార్ధిక్ పాండ్యా..

హైదరాబాద్: టీమ్ఇండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య తన భార్య నటాషా స్టాంకోవిచ్తోతో విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో సోషల్మీడియాలో హార్ధిక్ పోస్ట్ పెట్టాడు.గత కొంత కాలంగా వీరిద్దరు విడాకులు తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే వీరి కుమారుడైన అగస్త్యను తీసుకొని ఇటీవల ముంబయి నుంచి సెర్బియాకు బయలుదేరింది నటాషా. బుధవారం తెల్లవారుజామున వీరిద్దరూ ముంబయి విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఇంతలోనే తమ వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు హార్దిక్ పాండ్యా ప్రకటించాడు.

# 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో తొలిసారి..

హైదరాబాద్: టెస్టు క్రికెట్లో బజ్బాల్ (దూకుడుగా బ్యాటింగ్) వ్యూహాన్ని అనుసరిస్తున్న ఇంగ్లండ్ జట్టు సంచలన రికార్డు సృష్టించింది. నాటింగ్హామ్ వేదికగా వెస్టిండీస్తో జరుగుతున్న రెండవ టెస్టు మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ కేవలం 4.2 ఓవర్లలో 50 పరుగుల స్కోరును అందుకుంది.పవర్ హిట్టింగ్ జోడీ బెన్ డకెట్ ఒలీ పోప్ల దూకుడికి సునాయసంగా ఈ స్కోరుని చేరుకుంది. కాగా 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక జట్టు 27 బంతుల్లోనే 50 పరుగుల మార్కు చేరుకోవడం ఇదే తొలిసారని గణాంకాలు చెబుతున్నాయి. 1994లో ఓవల్ మైదానంలో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ 4.3 ఓవర్లలో 50 పరుగులు చేయగా.. ఇప్పుడు 26 బంతుల్లోనే 50 పరుగులు సాధించి తన రికార్డును తానే బద్దలు కొట్టింది.టెస్ట్ క్రికెట్లో వేగంగా 50 రన్స్ సాధించిన జట్లు ఇవే..1. వెస్టిండీస్పై ఇంగ్లండ్(2024)– 4.2 ఓవర్లు2. దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ (1994) – 4.3 ఓవర్లు3. శ్రీలంకపై ఇంగ్లండ్ (202) – 4.6 ఓవర్లు4. పాకిస్థాన్పై శ్రీలంక(2004) – 5.2 ఓవర్లు



–5. ఇంగ్లండ్పై భారత్ (2008) – 5.3 ఓవర్లు6. వెస్టిండీస్పై భారత్ (2023) – 5.3 ఓవర్లు

## టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్..



**హైదరాబాద్:** శ్రీలంకతో ఈ నెల 27 నుంచి జరిగే 3 టీ20ల సిరీస్కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్య కుమార్ యాదవ్కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.జట్టు: సూర్య, గిల్, హార్దిక్, జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, పంత్, శాంసన్, శివం దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

# అమెరికాలో టీ20 వరల్డ్ కప్..

# ఐసీసీకి రూ.167 కోట్లు నష్టం

**హైదరాబాద్:** ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2024 మ్యాచ్లో కొన్నింటిని అమెరికాలో నిర్వహించడం అంతర్జాతీయ క్రికెట్ మండలిని (ఐసీసీ) భారీగా దెబ్బతీసింది.ఐసీసీకి ఏకంగా రూ.167 కోట్ల నష్టం వాటిల్లిందని పలు కథనాలు పేర్కొంటున్నాయి. శ్రీలంక రాజధాని కొలంబోలో శుక్రవారం మొదలుకానున్న ఐసీసీ వార్షిక సమావేశంలో ఈ అంశంపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. వార్షిక సర్వసభ్య సమావేశంలో చర్చించాలని నిర్ణయించిన తొమ్మిది పాయింట్ల ఎజెండాలో ఈ అంశం లేకపోయినప్పటికీ 'పోస్ట్ ఈవెంట్ రిపోర్ట్'గా టీ20 వరల్డ్ కప్ నష్టంపై చర్చించనున్నారని పీటీఐ కథనం పేర్కొంది. కాగా టీ20 వరల్డ్ కప్ 2024లో ఎక్కువ మ్యాచ్లను అమెరికాలోనే నిర్వహించారు.ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ను కూడా అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించారు. బేస్బాల్ అమితంగా ఇష్టపడే అమెరికన్లు క్రికెట్ను పెద్దగా ఆదరించ కపోవడమే ఐసీసీ నష్టాలకు కారణంగా ఉంది. ఒకటి రెండు మ్యాచ్లు మినహా అమెరి కాలో జరిగిన అన్ని మ్యాచ్లోనూ ప్రేక్షకులు లేక మైదానాలు వెలవెలపోయాయి. కాగా రేపు (శుక్రవారం) కొలం బోలో జరిగే ఐసీసీ వార్షిక సర్వ సభ్య సమావేశంలో ఐసీసీ తదుపరి ఛైర్మన్ ఎవరనే అంశంపై చర్చించనున్నారు. బీసీసీఐ సెక్రటరీ జై షాను ఐసీసీ చైర్మన్గా నియమించే అవకాశాలు ఉన్నాయంటూ కథనాలు వెలువడుతున్నాయి.




## క్రికెట్ అకాడమీని ప్రారంభించిన రోహిత్..



పొట్టి వరల్డ్ కప్ విజయం తర్వాత విదేశాల్లో విహరిస్తున్న భారత కెప్టెన్ రోహిత్ శర్మ క్రికెట్ అకాడమీని ప్రారంభించాడు.ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న హిట్మ్యాన్ డల్లాస్లో క్రిక్‌కింగ్‌డమ్ క్రికెట్ అకాడమీ ఓపెనింగ్ సెరమొనీలో పాల్గొన్నాడు.క్రిక్‌కింగ్‌డమ్ క్రికెట్ ప్రతినిధులు, అభిమానుల సమక్షంలో గురువారం రోహిత్ శర్మ రిబ్బన్ కత్తిరించి అకాడమీ ఓపెనింగ్ చేశాడు. క్రిక్‌కింగ్‌డమ్ గ్లోబల్ నెట్‌వర్క్ కంపెనీకి ఇప్పటికే ఆరు దేశాల్లో క్రికెట్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. భారత సారథి ప్రారంభించిన ఈ అకాడమీ ఆ సంస్థకు 42వది కావడం విశేషం.

## లైన్‌లోకి వచ్చిన కోహ్లీ.. రియాన్ పరాగ్‌కు బంపర్ ఆఫర్..!

శ్రీలంకతో వచ్చే నెలలో జరగనున్న వన్డే సిరీస్కు తాము అందుబాటులో ఉంటామని సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)కి తెలియజేసినట్లు సమాచారం.వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడాలనుకునే సీనియర్ ఆటగాళు ఖచ్చితంగా శ్రీలంకతో వన్డే సిరీస్కు అందుబాటులో ఉండాలని కొత్త కోచ్‌గా బాధ్యతలు స్వీకరించనున్న గంభీర్ చేసిన అభ్యర్థనకు సీనియర్ ఆటగాళ్లు స్పందించినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తెలిపింది.ఛాంపియన్ ట్రోఫీకి ముందు భారత జట్టు కేవలం రెండు వన్డే సిరీస్‌లు మాత్రమే ఆడనుంది. ఇంకా వివరంగా చెప్పాలంటే లంకతో మూడు వన్డేలతో పాటు ఇంగ్లాండ్‌తో మూడు వన్డేలు మాత్రమే ఆడనుంది. ఈ క్రమంలో ఈ వన్డే మ్యాచుల్లో ఖచ్చితంగా సీనియర్ ఆటగాళ్లు ఆడాలని గంభీర్ సూచించాడు. తొలుత లంక పర్యటన వెళ్లొందని, విశ్రాంతి తీసుకోవాలని రోహిత్, కోహ్లీ భావించారు. అయితే గంభీర్ అభ్యర్థన మేరకు వీరిద్దరు మనసు మార్చుకున్నట్లుగా అర్థమవుతోంది.కాగా.. ఈ పర్యటనకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. సెప్టెంబర్ నుంచి టెస్టు సీజన్ ఆరంభం కానుండడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇక హార్దిక్ పాండ్యా టీ20 సిరీస్‌కు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. వ్యక్తిగత కారణాలతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండనని ఇప్పటికే బీసీసీఐకి హార్దిక్ సమాచారం ఇచ్చాడు.జూలై 27 నుంచి టీ20 సిరీస్, ఆగస్టు 2 నుంచి వన్డే సిరీస్ ఆరంభం కానున్నాయి. లంక పర్యటనకు సంబంధించి భారత జట్లను బీసీసీఐ ఒకటి లేదా రెండు రోజుల్లో ప్రకటించనుంది. వన్డేల్లో కెప్టెన్‌గా రోహిత్ శర్మనే వ్యవహరించనుండగా, టీ20ల్లో మాత్రం సూర్యకుమార్‌కు బాధ్యతలు అప్పగించనున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. యువ ప్లేయర్ రియాన్ పరాగ్ టీ20లు, వన్డేలకు ఎంపిక కానున్నట్లుగా తెలుస్తోంది. అలాగే రోడ్డు ప్రమాదం కారణంగా 20 నెలలు వన్డేలకు దూరమైన పంత్ వన్డేల్లో లంక పర్యటనతో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు.





## అంతర్జాతీయ క్రికెట్‌లో వాటిని నిలిపివేయాలి: సునీల్ గావస్కర్

**ఇంటర్నెట్ డెస్క్:** అంతర్జాతీయ క్రికెట్‌లో ఫాస్ట్ బౌలర్లకు అనధికారిక డ్రింక్ బ్రేక్‌లను నిలిపివేయాలని భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అన్నాడు.ఆట సమయంలో అధికారిక డ్రింక్ బ్రేక్‌లు కాకుండా మధ్యలో జట్లు తమ బౌలర్లకు బౌండరీ లైన్ దగ్గర డ్రింక్స్ అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని గావస్కర్ ఖండించాడు. ఇన్నింగ్స్ మధ్యలో బౌలర్లు ఉద్దేశపూర్వకంగా సొంత డ్రింక్స్ బ్రేక్‌లను ఎలా తీసుకుంటారని ప్రశ్నించాడు."క్రికెట్‌లో ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లు తమ ఓవర్‌ను పూర్తి చేసిన తర్వాత బౌండరీ లైన్‌లో వద్ద రిఫ్రెష్ డ్రింక్స్ తాగుతున్నారు. దీన్ని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఒక ఓవర్ బౌలింగ్ చేసిన తర్వాత బౌలర్లకు డ్రింక్స్ బ్రేక్ ఎందుకు?ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే.. బ్యాటర్‌కు ఒక ఓవర్ తర్వాత డ్రింక్స్ తీసుకునే అవకాశం లభించదు. ఆ ఓవర్‌లో సింగిల్స్ లేదా డబుల్స్ రూపంలో అతడు ఏడెనిమిది రన్స్ చేసినా డ్రింక్స్ తీసుకునే ఛాన్స్ ఉండదు.క్రికెట్ అనేది బలానికి సంబంధించిన ఆట. క్రికెటర్లకు అలసటను తట్టుకునే శక్తి ఉండాలి. అది ఏ ఫార్మాట్ అయినా సరే. ఇంతకుముందులా గంట ఆట తర్వాత మాత్రమే డ్రింక్స్ తీసుకునే రోజుల్లోకి తిరిగి వెళ్లాలి. మరి అవసరమైతే ప్రత్యర్థి జట్టు కెప్టెన్, అంపైర్ల అనుమతితో డ్రింక్స్ బ్రేక్ తీసుకోవాలి. రిజర్వ్ ఆటగాడు తన సహచరుడికి డ్రింక్ అందించడానికి మైదానంలోకి రాకుండా థర్డ్ అంపైర్, మ్యాచ్ రిఫరీ చూసుకోవాలి" అని గావస్కర్ సూచించాడు.

## ధీనిధికి 14, రోహన్ బొప్పన్నకు 44

**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ఈసారి అత్యధిక పతకాలు దక్కే ఛాన్స్ ఉంది. పతకాలకోసం అత్యుత్తమ క్రీడాకారులు పారిస్ ఒలింపిక్స్ బరిలో దిగుతున్నారు.ఈ క్రమంలో 2024 ఒలింపిక్స్‌లో భారత్‌నుంచి ప్రాతినిధ్యం వహించే అథ్లెట్లలో అతి పిన్న వయస్కుడిగా స్విమ్మర్ 14ఏళ్ల ధీనిధి నిలువగా.. అతిపెద్ద వయస్కుడిగా రోహన్ బొప్పన్న(టెన్నిస్) 44ఏళ్లు ఉన్నారు. వీరిద్దరి మధ్య 30ఏళ్ల వయసు అంతరం ఉంది. మహిళల 200మీ.ఫ్రీస్టైల్ విభాగంలో భారతజట్టులో ధీనిధి ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయనున్నారు. ఆమె 2023 స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో 2నిమిషాల 04.24సెకన్లలో గమ్యానికి చేరి జాతీయ రికార్డును బ్రేక్ చేసింది. అలాగే ఆర్చరీ మహిళల రికర్వ్ విభాగంలో భజన్ కౌర్ పారిస్ ఒలింపిక్స్‌కు తొలి బెర్త్‌ను దక్కించుకున్నారు. ఆ తర్వాత ఈషా సింగ్(19) షూటింగ్ విభాగంలో భారత్ తరఫునుంచి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన మరో అతి పిన్న వయస్కురాలిగా నిలిచారు. ఈనెల 26నుంచి ఆగస్టు 11వరకు పారిస్ ఒలింపిక్స్ జరగనున్న సంగతి తెలిసిందే.





# ఆస్పత్రిలో చేరిన జాన్వీ కపూర్..

హైదరాబాద్: ఫుడ్ పాయిజనింగ్ కారణంగా హీరోయిన్ జాన్వీ కపూర్ ఆస్పత్రిలో చేరారు. దక్షిణ ముంబైలోని హెచ్ఎన్ రిలయన్స్ ఆస్పత్రిలో చేర్చినట్లు ఆమె తండ్రి బోనీ కపూర్ వెల్లడించారు. మరో రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతారని తెలిపారు. చెన్నై ఎయిర్పోర్టులో తిన్న ఆహారం కారణంగా జాన్వీకి ఫుడ్ పాయిజనింగ్ అయినట్లు తెలుస్తోంది. ఆమె ప్రస్తుతం దేవర సినిమాలో ఎన్టీఆర్ సరసన నటిస్తున్నారు.



# విచారణకు హాజరు కాలేను: రాజ్ తరుణ్

**హైదరాబాద్:** నార్సింగి పోలీసులు పంపిన నోటీసులపై హీరో రాజ్ తరుణ్ స్పందించారు. తాను అందుబాటులో లేనందున విచారణకు హాజరు కాలేనని తన లాయర్ ద్వారా వివరణ పంపారు. ప్రస్తుతం రాజ్ తరుణ్ వివరణను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరోసారి ఆయనకు నోటీసులు ఇవ్వాలని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. కాగా తనను పెళ్లి చేసుకుని మోసం చేశారని లావణ్య అనే యువతి రాజ్ తరుణ్పై కేసు పెట్టారు. దీనికి సంబంధించి ఆయనకు నోటీసులు పంపారు.



# కుర్రాళ్ల హృదయాల్లో కొత్త యువరాణి.. కట్టిపడేస్తున్న కన్నడ అమ్మాయి..

ఇప్పుడిప్పుడే సోషల్ మీడియాలో ఫుల్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కన్నడ హీరోయిన్ మాన్య గౌడ. ప్రస్తుతం ఈ బ్యూటీ నటించిన బ్యాక్ బెంచర్స్ జూలై 19న విడుదలకానుంది.రాజశేఖర్ నిర్మించి, దర్శకత్వం వహించిన ఈ లో రంజన్, జతిన్ ఆర్యన్, శశాంక్ సిన్హా, ఆకాష్ ఎంపీ నటించారు.ఇప్పుడిప్పుడే సోషల్ మీడియాలో ఫుల్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కన్నడ హీరోయిన్ మాన్య గౌడ. ప్రస్తుతం ఈ బ్యూటీ నటించిన బ్యాక్ బెంచర్స్ జూలై 19న విడుదల కానుంది. రాజశేఖర్ నిర్మించి, దర్శకత్వం వహించిన ఈ లో రంజన్, జతిన్ ఆర్యన్, శశాంక్ సిన్హా, ఆకాష్ ఎంపీ నటించారు.'బ్యాక్ బెంచర్స్' లో కొత్త నటి మాన్యగౌడ కథానాయికగా నటించింది. ఇంజినీరింగ్ పూర్తి చేసిన మాన్య గౌడ ఈ లో ఒక హీరోయిన్ గా నటించింది. మాన్య గౌడ 'బ్యాక్ బెంచర్స్' లో మాయగా నటించింది. ఈ పై చాలా ఆశలు పెట్టుకుంది.మాన్య గౌడకు ఇది మొదటి . మూడేళ్ల క్రితం ఇంజినీరింగ్ పూర్తి చేసిన మాన్యకు చిన్నప్పటి నుంచి నటన అంటే ఆసక్తి. క్లాసికల్ డాన్స్ కూడా నేర్చుకునట్లు తెలిపింది.థియేటర్లలో చాలా యాక్టివ్ గా ఉన్న తనకు బ్యాక్బెంచర్స్ ఆడిషన్ గురించి తెలిసిందని.. దీంతో అందులో పాల్గొన్నట్లు చెప్పుకొచ్చింది. ఈ ఆడిషన్లో దాదాపు 700 మంది యువతీ యువకులు పాల్గొన్నారని.. దర్శకుడు ఇచ్చిన కొన్ని సన్నివేశాలను నాదైన శైలిలో నటించి చూపించానని తెలిపింది.ఈ కోసం సెలక్ట్ అయిన 30 మందిలో తాను ఒకరినని తెలిపింది. ఆడిషన్లో ఎంపికయ్యాక సుచేంద్రప్రసాద్ ఈ ఆర్టిస్టుల కోసం వర్క్షాప్ నిర్వహించారని.. అందులో చాలా సబ్జెక్టుల్లో శిక్షణ ఇచ్చారని.. 6 నెలల పాటు రిహార్సల్ చేసిన తర్వాతే చిత్ర బృందం షూటింగ్ ప్రారంభించిందని తెలిపింది.





GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811




GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written